వరద బాధితులను ఆదుకుంటాం

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి
- ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటన

కృష్ణాపురంలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ/ కోదాడ రూరల్/అనంతగిరి/ చిలుకూరు, సెప్టెంబర్ 3 : భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని షిర్డీ సాయినగర్, శ్రీరంగాపురం ముంపు ప్రాంతాలను, కోదాడ మండలం తమ్మర, గణపవరం, అనంతగిరి మండలం చనుపల్లి, కృష్ణాపురం, గోండ్రియాల, చిలుకూరు మండలం నారాయణపురం గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.వర్షంతో దెబ్బతిన్న ఇళ్లలను, వాహనాలను ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. వర్షంతో దెబ్బతిన్న ఇళ్లను వాహనాలను పరిశీలించి బాధితులకు ధైర్యం కల్పించారు ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆస్తి నష్టం కలిగిన వారికి అధికారులతో అంచనా వేసి ప్రభుత్వం చేత పరిహారం అంది ంచేందుకు కృషిచేస్తానన్నారు. రోడ్లు ధ్వంసమైన చోట పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసు కోవాలని అధికారులు ఆదేశించారు. బాధితులు ఎమ్మెల్యే ముందు తమ గోడు వెళ్లబో సుకుంటూ కన్నీటి పర్యమయ్యారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, 18వ వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు, కమిషనర్ రమాదేవి, కంబాల రంగా, కంబాల ప్రసాద్, చావా హరినాథ్, ఆలేటి రాంబాబు, మట్టిపల్లి నాగేశ్వరరావు, నజీర్, వెంకటి, నర్సింహ, కోటేశ్వరరావు, సారథి, కోదాడ మం డలంలో ఎడమ కాల్వ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్ పర్సన్ బుర్రా సుధారాణి, పుల్లారెడ్డి, ఇర్లా సీతారాంరెడ్డి, సుమన్‌రెడ్డి, నారపరెడ్డి, సత్యం, నాగప్రసాద్, బి.సత్యం, చిన్న కోటయ్య, నాగిరెడ్డి, నజీర్, రైతులు ఉన్నారు. అనంతగిరి మం డలంలో విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు, నిత్యావసరాలను నష్టపోయామని బాధితులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. గోండ్రియాలలో వరద బాధితులు, నిర్వాసితులకు భోజనం అందిం చాలని అధికారులను ఆదేశించారు. వరద నష్ట నివేదికను సాయంత్రంలోగా ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆమె వెంట తాసీల్దార్, ఎంపీడీఓ, కాంగ్రెస్ మం డలాధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, నాయకులు ఉన్నారు. చిలుకూరులో ఆర్డీఓ సూర్య నారాయణ, తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, ఐబీ డీఈ ఏఈలు స్వప్న, మానస పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లిస్తాం

- భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మఠంపల్లి : చౌటపల్లిలో తెగిన ఊర చెరువును పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్

మఠంపల్లి, సెప్టెంబర్ 3 : భారీ వర్షాలకు పంట, ఇల్లు నష్టపోయిన ప్రతీ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న మండలంలోని చౌటపల్లి, రఘునాథపాలెం, గుండ్లపల్లి మండల కేంద్రంలోని మామిళ్ల చెరువును ,ఇతర గ్రామాల చెరువుల, నష్టపోయిన పంట పొలాలను, వరదలకు మునిగి పోయిన ఇండ్లు, ఆర్ అండ్ బీ రోడ్లను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం గుండ్లపల్లిలో కృష్ణానది వద్ద ఉన్న లిఫ్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దెబ్బతిన్న గృహాలు, నష్టపోయిన పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మండల కేంద్రంలో నష్టపోయి నిరాశ్రయులైన వరద బాధితుల కుటుంబాలకు సాగర్ సిమె ంట్స్ సహకారంతో రూ. 1700లు విలువ గల బియ్యం, పప్పు, బియ్యం వంట సామాన్లను 120 కుటుంబాలకు అందజేశారు. ఆయన వెంట ఆర్డీ ఓ శ్రీనివాసులు, తాసీల్దార్ మంగా రాథోడ్, మంజూనాయక్, కిశోర్‌రెడ్డి, గుండా ప్రహ్మారెడ్డి, సింగారపు సైదులు, బాబు, ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో విస్తృత పర్యటన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం పర్యటించారు. 1వ వార్డులో ఇళ్లలోనికి నీరు పోయి నష్టం వాటిల్లిన వారికి ప్రభుత్వ రూ.10 వేలు అందజేస్తుందన్నారు. దద్దనాల చెరువులో వరద వల్ల ధ్వంసమైన డ్రైనేజీ పరిశీలించి వెంటనే మరమ్మతు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివాలయం బజార్ 7వ వార్డు లో ట్యాంక్ బండ్ కోసం కట్టిన డ్రైనేజీ ప్లానింగ్ సరిగా లేక పోవడం వల్లనే వరద నీరు ఇండ్లలోనికి వచ్చాయని తాను ఎంపీగా ఉన్నప్పుడే ప్లానింగ్ సరిగ్గా లేదని మార్చాలని సూచించిన మార్చుకుండా అలాగే నిర్మించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దీనికి కారణమైన ఏఈ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని ఇరిగేషన్ సీఈ రమేశ్‌బాబును ఆదేశించారు. అలాగే పరపతి సంఘలో వర్షానికి తడిసిన ఎరువుల బస్తాలను పరిశీలించారు. మఠంపల్లి రోడ్డు జంక్షన్‌లో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని ఆర్‌డీఓకు , కొత్త రోడ్లు వేయాలని మున్సిపల్ ఇంజినీర్‌కు సూచించారు గోపాలపురం రోడ్డులో చెరువు తెగిన ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తాసీల్దార్ నాగేందర్, మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాషా, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య

అనంతగిరి. సెప్టెంబర్ 3: వరద బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేవరకు బాధితుల తరపున నిలబడతామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండలంలోని కృష్ణాపురం, చనుపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వరద బాధితుల కుటుంబాలను పరామర్శించారు. కూడు, గూడు కోల్పోయిన బాధితులను కలిసి వరద నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద బాధితులకు పార్టీ శ్రేణులు అండగా ఉండాలని, పరిహారం వారికి అందేలా చూడాలని అన్నారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటప్పయ్య, వీరయ్య, ఏడుకొండలు, గరిడేపల్లి సైదులు, భిక్షం, ధన్వంతరెడ్డి, బోసు, మోజేశ్, గ్రామ నాయకులు ఉన్నారు.

చెరువులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేపట్టాలి : మాజీ జడ్పీటీసీ

బూరుగడ్డలో దెబ్బతిన్న చెరువును పరిశీలించిన మాజీ జడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 3 : వర్షాలతో నియోజకవర్గంలో దెబ్బతిన్న చెరువులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని మా జీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వర్షాలతో గండ్లు పడిన గోపాలపురం, బూరుగడ్డ చెరువులను మంగళవారం ఆయన పరిశీలించారు. చెరువుల కింద పంట రైతులకు రూ. 25వేలు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ. 5వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజారావు, నాయకులు షేక్ హుస్సేన్‌మియా, సుందరయ్య, నారాయణ, కోటయ్య, సత్యనా రా యణ, మౌలాన, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అలసత్వం వహిస్తే చర్యలు

- మండల ప్రత్యేకాధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్

నేరేడుచర్ల(గరిడేపల్లి) సెప్టెంబర్ 3 : పారిశుధ్య పనుల్లో అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని గరిడేపల్లి మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌సుందర్ ప్రసాద్ హెచ్చరించారు. గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఎంపీఓ షేక్. మౌలానాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామంలో ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాల్వలను, వీధుల్లోని చెత్తను శుభ్రం చేయాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సమవేశంలో గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది ఉన్నారు.

'కూచిపూడి గ్రామానికి చేయూత నివ్వాలి'

కూచిపూడి వరద బాధితులకు అన్నదానంలో సురేశ్‌నాయుడు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 3 : భారీ వానలు, వరదలకు నష్టపోయిన మండలంలోని కూచిపూడి గ్రామాన్ని అధికారులు, ప్రభుత్వం అదుకోవాలని తాజా మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు కోరారు. గ్రామంలో ఇండ్లు కోల్పోయిన ఎస్సీ, ముస్లిం కాలనీకి చెందిన సుమారు 200 మందికి మంగళవారం నిత్యావసర సరుకులు అందజేసి, అన్నదానం చేశారు. నష్టం జరిగి రోజులు గడుస్తున్న అధికారుల పర్యవేక్షణ లేదని ఆయ న ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శెట్టి చంద్రయ్య, రమేశ్, నర్సింహా రావు, వెంకట్, ఆకుల గోపి, భానునాయుడు, శాంసన్, మట్టయ్య, యోహాన్, రాజశేఖర్, నాగేంద్రబాబు, ఎల్లేష్, వంశీ పాల్గొన్నారు.

తమ్మర, కోదాడ ఫ్రెండ్స్ అధ్వర్యంలో

మండల పరిధి కూచిపూడి గ్రామ వరద బాధితులకు మంగళవారం తమ్మర, కోదాడ ఫ్రెండ్స్ ఆతధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు ఒక్కపూట అన్నదానం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తమ్మర, కోదాడ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.

కాకతీయ కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో..

పాలేరు వాగు పొంగడంతో నల్లబండ గూడెం శివారులో ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాల రాకపోకలు బంద్ కావడంతో సోమవారం రాత్రి కాకతీయ కమ్మ సేవా సమితి ప్రయాణికులు ఆధ్వర్యంలో వాహనదారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రావెళ్ల సీతరామయ్య, ముత్తవరపు పాండురంగారావు, పెదనాటి వెంకటేశ్వరావు, వేమూరి సురేశ్, పోటు రంగారావు, కాసర్ల వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

బియ్యం బ్యాగుల పంపిణీ

అనంతగిరి, సెప్టెంబర్ 3 : మండల పరిధిలోని కృష్ణాపురంలో పాలేరు నది ఉధృతికి పలు కుటుంబాలు నిల్వ నీడ, సరైనా తిండి లేక అలమటిస్తున్నాయి. ఈ ఘటనపై చలించిన గ్రామవాసి తుమ్మటి శ్రీనివాసరెడ్డి వరద బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం బ్యాగులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామస్తులు వరద ప్రవాహనికి గురై సర్వం పోగొట్టుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జ్ఞానేందర్‌రెడ్డి, వెంకటప్పయ్య, మోజేషు, నాగేశ్వరరావు, రామకృష్ణ, వీరనాబాబు, రాంబాబు పాల్గొన్నారు.

'గణేశ్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి'

పాలకవీడు /నూతనకల్/ మునగాల, సెప్టెంబర్ 3 : గణేశ్ మండపాలు ఏర్పాట్లు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పాలకవీడు, నూతనకల్ ఎస్ఐలు లక్ష్మీనారాయణ, మహేందర్‌నాథ్, బి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం వేర్వేరు ప్రకటనలో కోరారు. గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖకు సహకరించాలని పేర్కొన్నారు. కమిటీ నిర్వాహకులు, సభ్యుల పేర్లు అందజేయాలని వారు కోరారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 3 :హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితం బోధించడానికి అతిథి అధ్యాపకుడిగా పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో పీజీ, డిగ్రీ కలిగి ఉండాలని దరఖాస్తులను 6 లోపు ప్రభుత్వ కళాశాలలో సమర్పించాలని సూచించారు.

గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల ప్రవేశానికి దరఖాస్తులు

నేరేడుచర్ల(గరిడేపల్లి), సెప్టెంబర్ 3: గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ పరిధిలో గల గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్, పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండి వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన వారు 10వ తరగతి మెమో, కుల ధ్రువీకరణ, ఆదాయ ప్రతాల జిరాక్స్‌ను దరఖాస్తు ఫామ్‌తో నేరుగా గడ్డిపల్లిలోని కళాశాలలో సమర్పించాలని కోరారు

అభ్యసన సామర్థ్యం పెంపునకు కృషి చేయాలి: ఎంఈఓ

నేరేడుచర్ల : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ పొనుగోతు ఛత్రునాయక్ తెలిపారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల సముదాయంలో నిర్వహించిన సమావేశంలోఆయనమాట్లాడారు. విద్యార్థులకు సరళంగా బోధించడానికి ఉపాధ్యాయు లు తమ నైపుణ్యాలు మెరుగుపర్చాకోవాలన్నారు. అనంతరం శ్రీనివాసరావు, శ్రీన య్య, శ్రీధర్, సత్యనారాయణరెడ్డి శిక్షణ ఇచ్చారు.

విద్యుత్ శాఖకు తీవ్రనష్టం: ఏఈ నర్సింహనాయక్

పాలకవీడు, సెప్టెంబర్ 3: వరద ప్రభావంతో పాలకవీడు మండలంలో విద్యుత్ శాఖకు అపార నష్టం కలిగిందని ఏఈ నర్సింహనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మండలంలోని 50 విద్యుత్ స్తంభాలు పడిపోయాయని, 10 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నీటమునిగాయని, 5 కిలో మీటర్ల మేర విద్యుత్ తీగలు ధ్వంసమయ్యాయని రూ. 50లక్షల మేరకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

బొడ్రాయిబజార్ :వాసవీక్లబ్ పట్టణాధ్యక్షుడు చల్లా లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్థానిక వాసవీక్లబ్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోని ఆలేటి ఆటం అనాథ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, కోశాధికారి పాలవరపు శ్రీశైలం, కార్యదర్శి సోమ ఉపేందర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

తిరుమలగిరి, సెప్టెంబర్ 3 : మున్సిపాలిటి పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన లింగాల సురాంబ మంగళవారం రెండో కాన్పు పురిటి నొప్పులు రావడంతో 108కు ఫోన్ చేశారు. ఆమెను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో అర్వపల్లి గ్రామ సమీపంలో ఆడబిడ్డను జన్మనిచ్చింది. అనంతరం చికిత్స కోసం ఏరియా దవాఖానకు తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ వీరకుమార్, పైలెట్ వల్లాల సత్యనారాయణ తెలిపారు.

తిరుమలగిరిలో బసు డిపో ఏర్పాటు చేయాలని వినతి

తిరుమలగిరి, సెప్టెంబర్ 3 : తిరుమలగిరి పట్టణంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ తిరుమలగిరి బస్ డిపో సాధన సమితి అధ్యక్షుడు కడెం లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేట ఆర్టీసీ అసిస్టెంట్ డైరెక్టర్ సైదులుకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, పోరెల్ల లక్ష్మయ్య, నాగేషు,నాగరాజు పాల్గొన్నారు.

మాండన్ సుదర్శన్‌కు పరామర్శ

మాండన్ వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 3: జిల్లా కేంద్రానికి చెందిన ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మాండన్ సుదర్శన్ తండ్రి వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మంగళవారం వీరన్నను పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, గండూరి ప్రకాశ్, నెమ్మాది భిక్షం, జీడి భిక్షం, బండారు రాజా, కల్లెట్లపల్లి శోభన్, మీలా వంశీ, మోత్కూరి సందీప్, రామ్మూర్తి పాల్గొన్నారు.

వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 3 : ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజానీకాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పా టు చేసిన సీపీఎం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజానాట్యమండలి శౌర్యాయాత్ర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వరదలు సంభవించాయని దీంతో ప్రాణనష్టం, ఆస్థినష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విపత్తులో వరద బాధితులను ఆదుకోవాలని పార్టీ శ్రేణులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు జుట్టుకొండ వీరయ్య ఎగురవేశారు. సమావేశంలోఐద్వా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి : సీపీఐ

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 3 : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నాచంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఈ నెల 11,12,13 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

సమావేశంలో పార్టీ నాయకులు రాములు, గుండు వెంకటేశ్వర్లు , శ్రీను పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

అభిషేకాలు నిర్వహిస్తున్న పూజారి వెంకటరమణ శాస్త్రి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 : నేరేడుచర్ల పట్టణంలో కొత్తగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో 16 రోజుల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇలాంటి వెంకటరమణ శాస్త్రీ ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహాలకుఅభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నోట్‌బుక్స్ పంపిణీలో పాల్గొన్న ఫౌండేషన్ నిర్వాహకులు

నేరేడుచర్ల(గరిడేపల్లి) సెప్టెంబర్ 3: ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు కందుల ప్రపూర్ణా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టిన నాటి నుంచి నేటి వరకు సుమారు 36 వారులు వివిధ ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు ఏదో విధంగా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీఓ

అర్వపల్లి, సెప్టెంబర్ 3 : ఇటీవల కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ పవన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోమంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా పరిసరాలను శుభ్రం చేయించి శానిటేషన్ చేయించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతి ఉన్నారు.

మాజీ మంత్రి హరీశ్ రావుపై దాడి హేయం : బీఆర్ఎస్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 :ఖమ్మంలో వరద సహాయకచర్యల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావుపై చేసిన దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద ప్రభావంతో ఖమ్మం జిల్లాలో అపారనష్టం జరిగితే ముగ్గురు మంత్రులు చోద్యం చూశారు తప్ప ప్రజలకు చేసింది ఏమీలేదని అన్నారు. భౌతిక దాడులకు బీఆర్ఎస్ పార్టీ నాయత్వం బెదరదని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంటారని అన్నారు. కాంగ్రెస్ తమ వైఖరి మార్చుకోకుంటే భారీ మూల్యంచెల్లించుకోవాల్సివస్తుందని అన్నారు.

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి: ఏడీఏ రవి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 3 : రుణమాఫీ కాని రైతులు త్వరగా కుటుంబ నిర్ధారణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని హుజూర్‌నగర్ ఏడీఏ రవి కోరారు. నేరేడుచర్ల వ్యవసాయ కార్యాలయంలో కొనసాగుతున్న కుటుంబ నిర్ధారణ నమోదు ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కుటుంబ నిర్ధారణ చేసుకోవాల్సిన రైతులు 9,061 మంది